07-05-2005

**ఆర్‌బిఐ/2004-05/458**

**డిసిఎమ్ (ప్లానింగ్) నెం.జి. 40/10.01.00/2004-05**

ప్రభుత్వరంగ, ప్రయివేటురంగ మరియు విదేశీబ్యాంకుల

ఛైర్మన్/ఎమ్‌డి/సిఎమ్‌డి/సిఇఓలకు

ఆర్యా / అమ్మా,

**భారతీయ బ్యాంకు నోట్లకు అదనపు/సమీక్షించిన భద్రతాంశాలు**

ప్రత్యేకించి రూ. 100, రూ. 500లలో చెలామణిలో వస్తున్న, పెరుగుతున్న అత్యున్నత నాణ్యత ఉన్న దొంగనోట్లను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించి మన బ్యాంకు నోట్ల భద్రతాంశాలను దృఢపరచమని కోరింది. సంఘం ప్రతిపాదనలను పరీక్షించి, ప్రభుత్వామోదంతో ఆర్‌బిఐ కొన్ని అదనపు భద్రతాంశాలను చేర్చింది. ప్రస్తుతం ఉన్న వాటికి మెరుగుదల కల్పించింది. ఇది వివిధ బ్యాంకు నోట్లకు వర్తింపచేసింది. కొత్త / మెరుగయిన / అదనపు భద్రతాంశాలను దొంగనోట్లకు భంగకరంగా ఉండి బాహ్యాంశాలను సూచిస్తూ, ప్రజలకు అసలైన బ్యాంకు నోట్లను గుర్తించేందుకు సహాయపడతాయి.

2. అదనం/మార్చిన భద్రతాంశాలను జోడించిన బ్యాంకునోట్లను సమీప భవిష్యత్తులోచలామణిలోకి తెద్దామని లక్ష్యంగా భావించారు. రూ. 50ల ఆపైన కొత్త బ్యాంకు నోట్లను దశలవారీగా 2005 లో ప్రవేశపెడతారు. ఆర్‌బిఐలో కరెన్సీ పరిశీలన, ప్రక్రియా కార్యకలాపాలు యాంత్రికమయినాయన్నది మీకు తెలిసిన విషయమే. బ్యాంకులు కూడా సముచిత సంఖ్యలో కరెన్సీ హాండ్లింగ్ యంత్రాలను సమకూర్చుకోవాలి. అప్పుడే జారీచేయలేని నోట్లను మాత్రమే ఆర్‌బిఐకి చేరుకొంటాయి. బ్యాంకుల్లో యంత్రీకరణ కొనసాగుతుంది కాబట్టి బ్యాంకులు కూడా ప్రతిపాదిత మార్పులను ఏవిధంగా భద్రతాంశాలలో చేరుస్తారనేది తెలుసుకోవాలి. అప్పుడే వారు సముచిత యంత్రాలను కొని ఈ భద్రతా లక్షణాలను అనుసరించగలుగుతారు. రూ. 50, 100, 500, 500, 1000 నోట్లలో ప్రవేశ పెట్టే లక్షణాలను దీనివెంట జతచేశాం. బ్యాంకులు వీటిని జాగ్రత్తగా గమనించి, బ్యాంకునోట్ల నిర్వహణలో సముచిత చర్యలు తీసుకోవాలి.

3. బ్యాంకు ప్రధాన కార్యనిర్వహణాధికారులతో బ్యాంకు నోట్ల భద్రతాంశాల మార్పుల సమాచారాన్ని తెలిపి వారిని అప్రమత్తం చేసేందుకు సమావేశాన్ని తగిన తేదీన నిర్వహిస్తారు.

ఈ విషయం వేరుగా తెలుపుతాం. కొత్తనోట్లు చెలామణిలోకి తెస్తున్నప్పుడు ఆర్‌బిఐ అవగాహనా ఉద్యమం ఆరంభిస్తుంది.

మీ విధేయుడు

**(యు.ఎస్.పాలివాల్)**

చీఫ్ జనరల్ మేనేజర్

---

**అనుబంధం**

**ప్రస్తుతం ఉన్న భద్రతాంశాలు/సవరించిన /అదనం భద్రతా అంశాలు**

**(రూ. 50, 100, 500, 1000 నోట్లకు సంబంధించి)**

| క్ర.సం. | లక్షణం | సంఖ్య | ప్రస్తుత గుర్తింపు | ప్రతిపాదిత గుర్తింపు/ భద్రతాంశం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | కాయితం | అన్నింటికి | బ్యాంకునోట్లను ప్రత్యేక వాటర్ మార్క్ కాయితం మీద అడుగున పత్తి, పత్తికుచ్చు ఉండేట్లుగా ముద్రిస్తారు. అందువల్ల నోటుకు విశిష్టమైన స్పర్శ, కల్‌మనేధ్వని వస్తుంది.<br>**గ్రామేజ్**<br>82 జిఎస్ఎమ్ రూ. 10 నుంచి రూ. 500 దాకా<br>87.5 జిఎస్ఎమ్ రూ. 1000కి<br>**కాలిపర్‌మందం**<br>100 మైక్రాన్లు రూ. 10 నుంచి రూ. 500 దాకా | **గ్రామేజ్**<br>90 జిఎస్ఎమ్ (+3)<br>రూ. 10 నుంచి రూ. 1000 దాకా<br>కాలిపర్ మందం<br>**కాలిపర్ మందం**<br>110 మైక్రాన్లు (+ 5)<br>రూ. 10 నుంచి రూ. 1000 దాకా |

| | | | | |
|---|---|---|---|---|
| | | | 105 మైక్రాన్లు రూ. 1000కి | |
| 2. | వాటర్ మార్క్ | అన్నింటికి | కాంతి, నీడల ప్రభావంతో ఉండే మహాత్మగాంధీ వాటర్ మార్క్. మల్టిటోనల్ గీతలు నీటిగుర్తు కవాటం మీద ఉంటాయి. ఈ లక్షణం నోటును వెలుతురులో చూస్తే తెలుస్తుంది. | ప్రస్తుతం ఉన్నదే కొనసాగిస్తున్నారు. |
| 3. | రహస్య వాటర్ మార్క్ | అన్నింటికి | అదనంగా రహస్య వాటర్ మార్క్ ఆర్‌బిఐ అన్న పదాలు నోటు సంఖ్య ఉంటాయి. | ప్రస్తుతం ఉన్నదే కొనసాగిస్తున్నారు |
| 4. | భద్రతా తంతువు | రూ. 1000<br>రూ. 500<br>రూ. 100 | చదవదగ్గ గవాక్ష భద్రతా తంతువు ప్రత్యామ్నాయంగా వెనకవైపు భారత్ అని రాసి ఉంటుంది (హిందీలో ఉంటుంది) ఆర్‌బిఐ అని రూ. 100, 500 లకు ఉంటుంది. అదనంగా రూ. 1000కి పూర్తిగా గుప్తంగా విలోమంగా ఉంటుంది. వెలుతురులో చూస్తే ఒకే కొనసాగింపు గీతగా కనిపిస్తుంది. | యంత్ర సహాయంతో చదవదగిన గవాక్షిత విలోహీకరణ స్పష్టమైన పాఠం అయస్కాంత యుత భద్రతాతంతువు (భారత్) అని హిందీలో ఉంటుంది. ఆర్‌బిఐ అని రూ. 100, 500లకు 1000 అని రూ. 1000 మీద ప్రత్యేక రంగు మార్పిడితో ఉంటుంది. దారం రంగు |

| | | | | |
|---|---|---|---|---|
| | | | భద్రతాతంతువు రూ. 100, 500 మెరుపు నీలరంగుగా యువి కాంతిలో ముఖభాగాన కనిపిస్తుంది.<br>రూ. 1000కి భద్రతాతంతువు మెరుపు ఇంద్రధనుస్సు రంగుగా కనిపించే భాగాన (గవాక్షం పైన ముఖ భాగాన యు.వి. కాంతిలో కనిపిస్తుంది.<br>వెడల్పు: రూ. 100, 500 నోట్లకు<br>2 ఎమ్ ఎమ్. 1.2 ఎమ్ఎమ్<br>రూ. 1000 నోటుకు | ఆకుపచ్చ నుంచి నీలానికి భిన్న కోణాల నుంచి చూస్తే తెలుస్తుంది.<br>విలోమంగా మెరుపు పసుపురంగులో ఉండి పాఠం ముఖ పత్రాన యు.వి. కాంతిలో మెరుస్తూంటుంది.<br>వెడల్పు:<br>3 ఎమ్ఎమ్ రూ.1000 500 కు<br>2 ఎమ్ ఎమ్ రూ. 500 |
| | భద్రతా తంతువు | రూ. 50 | నీలరంగు మెరుపులో పాలెస్టర్ వాక్యుమ్‌లో లోహీకృతమై పూర్తిగా గుప్తంగా భద్రతా తంతువుతో కలిసి భారత్ (హిందీలో) ఆర్‌బిఐ అని ఉంటుంది.<br>వెడల్పు: 1. 2 ఎమ్ఎమ్ఎమ్ | యంత్రంతో చదవదగిన గవాక్షయుత విలోహీకృత స్పష్టమైన పాఠం అయస్కాంత భద్రతా తంతువు భారత్ (హిందీ) ఆర్‌బిఐ అని ఉంటాయి.<br>యు.వి.కాంతికి రెండు వైపులా పసుపు రంగు మెరుపు వస్తుంది. |

| | | | | |
|---|---|---|---|---|
| 5. | ఎలక్ట్రో లైట్ వాటర్ మార్క్ | అన్నింటికి | ఉండదు. | మహాత్మగాంధీ నీటిగుర్తు పక్కనే నోటు సంఖ్యను అధిక కాంతివంతమైన నీటి గుర్తు. |
| 6. | ఒమ్రాన్ ఫోటోకాపీ వ్యతిరేక అంశం | రూ. 50 అంతకు పైబడిన వాటికి | రూ. 500, 1000 నోట్లలో ఉంది. ఈ లక్షణం ఉన్న బ్యాంకు నోటును రంగు ఫోటో కాపీ తెస్తే వేరే రంగుతో ముద్రిత మవుతుంది. ఈ అంశాన్ని బిఐఎస్ రూపొందిస్తుంది. ఆర్‌బిఐకి బిఐఎస్‌కు మధ్య ఒప్పందంతో దీన్ని చేర్చారు. | రూ. 100, 50 నోట్లలో కూడా చేర్చారు. |
| 7. | ముద్రణ సంవత్సరం | అన్నింటికి | లేదు | ముద్రణ సంవత్సరాన్ని బ్యాంకు నోటు వెనక వైపు ముద్రణ దశలో చేర్చాలి. |
| 8. | దృణవైవిధ్య సిరా (ఓవిఐ) | రూ. 500, రూ. 1000 | నోటు సంఖ్యను మధ్యలో ముద్రిస్తారు. చదునుగా ఉన్నప్పుడు అంకె ఆకుపచ్చగా వంచినప్పుడు నీలంగా మారుతుంది. అంకెల ముద్రణ పరిమాణం : రూ. 500: 13 ఎమ్‌ఎమ్ x 30 ఎమ్‌ఎమ్ | నోటు సంఖ్యను పరిమాణాన్ని తగ్గించి రంగు మార్పిడిని సవరించి న్యూ నీలంగా మార్చారు. రూ. 500 : 12 ఎమ్‌ఎమ్ x 27.5 ఎమ్‌ఎమ్ (330 మి.మీ.) |

| | | | | |
|---|---|---|---|---|
| | | | రూ. 500: 13 ఎమ్ఎమ్ x 39ఎమ్ఎమ్ (565.5 చ.మి.మి) | రూ. 1000 : 12 ఎమ్ఎమ్ x 34 ఎమ్ ఎమ్ (408 చ.మి.మి.) |
| 9. | దానిగుండా చూసే ప్రభావం | అన్నింటికి | చిన్నపువ్వు నమూనా ముందుగా (ఖాళీగా) వెనక (నిండుగా) నిలువు పట్టీ మధ్యలో నీటి గుర్తు పక్కన బ్యాక్ టు బ్యాక్ సరిగ్గా నమోదు చేస్తారు. ఈ నమూనాను వెలుతురులో చూసే ఒకేలా ఉంటుంది. | ప్రస్తుతం ఉన్న భద్రతాం శమే కొంత మెరుగుదలతో కొనసాగుతుంది. |
| 10. | ప్రచ్ఛన్న చిత్రం | అన్నింటికి | మహాత్మగాంధీ బొమ్మకు కుడివైపున నిలువు పట్టీలో ప్రచ్ఛన్న చిత్రంగా నోటు సంఖ్య విలువ ఉంటుంది. ఇది నోటును సమాంతరంగా ఉంచి నప్పుడే కనిపిస్తుంది. | ప్రస్తుతం ఉన్న భద్ర అంశమే కొంత కురుగుద లతో సాగుతుంది. |
| 11. | సూక్ష్మ అక్షరాలు | అన్నింటికి | మహాత్మాగాంధీ బొమ్మకు నిలువుపట్టీకి మధ్య సూక్ష్మ అక్షరాలు ముద్రించి ఉంటాయి. నోటును బట్టి, రూ. 10కి 10 అని మిగిలిన వాటిలో సంఖ్యతోపాటు ఆర్‌బిఐ అని కూడా ఉంటుంది. | ప్రస్తుతం ఉన్న భద్రతాంశం కొనసాగుతుంది. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | భూతద్దంతో చూసే ఈ అంశం కనిపిస్తుంది. | |
| 12. | ఇంటాగ్లియో రేఖోల్బణ ముద్రణ | అన్నింటికి | బ్యాంకు పేరు హిందీ ఇంగ్లీషులలో రిజర్వ్ బ్యాంకు ముద్రను, గ్యారంటీ, వాగ్దాన క్లాజ్‌ను, అశోకస్తంభం ఎడమ ఆర్‌బిఐ గవర్నర్ సంతకం రేఖోల్బణ ముద్రణలో ముద్రిస్తారు. అంటే అక్షరాలు ఎత్తుగా ఉంటాయి. స్పర్శతో తెలుస్తాయి. ప్లేట్ తయారీ దశలో 80 మైక్రాన్లుగా ఉంటుంది. రూ. 500, 1000 నోట్లకు వెనకవైపున రేఖోల్బణ ముద్రణలో వేస్తారు. | ప్లేట్ తయారీ దశలో ముఖభాగం లో 130 మైక్రాన్లుగా రేఖోల్బణ ముద్రణ ఉంటుంది. 500 రూ. 100 రూ. నోట్లకు కూడా ఈ రకమైన ముద్రణ ముఖభాగంవైపు ఉంటుంది. |
| 13. | గుర్తింపు గుర్తు | అన్నింటికి | రూ. 50కి చదరం రూ. 100కి త్రికోణం రూ. 500కి వృత్తం రూ. 1000కి డైమండ్‌ను రేఖోల్భణ ముద్రణలో నీటి గుర్తు గవాక్షానికి ఎడమగా వేస్తారు. అంధులైన వారు వీటి ద్వారా నోటును గుర్తిస్తారు. | గంటు పెట్టే లోతును 83 మైక్రాన్ల నుంచి 160 మైక్రాన్లుకు మార్చారు. |
| 14. | మెరుపు | అన్నింటికి | నోటు మధ్య భాగాన | ప్రస్తుత భద్రతాంశాలు |

| | | | | |
|---|---|---|---|---|
| | | | సంఖ్యా ఫలకం మెరుపు సిరాతో ఉంటుంది. బ్యాంకు నోట్లలో **దృశాతంతువులు** కూడా ఉంటాయి. అతినీలలో హిత (యువి) కాంతిలోనే నోట్లలో ఈ రెండు అంశాలు కనిపిస్తాయి. | కొనసాగిస్తారు. |
| 15. | దృశాతంతువులు | అన్నింటికి | ఒకేరంగున్న దృశాతంతువులు | రెండు రంగులున్న దృశాతం తువులు |